www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 26, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 241 | పేజీలు: 08 | వెల: 5/-





## బొటనవేలు గోరుపై జాతీయ పతాకం

నల్లగొండ,జనవరి 25 (వార్తా వేదిక సూర్య): కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి చెందిన కారింగు జానయ్య గౌడ్ కుడిచేతి బొటనవేలు గోరు పై గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని పొడవు 12 సెంటీమీటర్లు

మిగతా 6లో..

# వికసించిన పద్మాలు

## పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం- ధర్మేంద్రకు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికిపద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ




ఢిల్లీ, జనవరి 25 (వార్త వేదిక సూర్య): గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి తాజాగా పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించింది. కేరళకే చెందిన కె.టి.థామస్, సాహితీవేత్త పి.నారాయణన్‌కు కూడా పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల విభాగంలో ఉత్తరప్రదేశ్‌కు ఎన్.రాజాంకు పద్మవిభూషణ్ ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం ప్రముఖ గాయని ఆల్కా యాజ్ఞిక్, మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారికి పద్మభూషణ్ ప్రకటించింది. వైద్యరంగంలో తమిళనాడుకు చెందిన కళ్లిపల్లి రామస్వామి పళనిస్వామి, ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కళల విభాగంలో మళయాళం దిగ్గజ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల రంగంలో మహారాష్ట్రకు చెందిన పీయూష్ పాండేకు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించింది. సామాజిక సేవారంగంలో తమిళనాడుకు చెందిన ఎస్‌కేఎం మయిలనందన్, కళల రంగంలో కర్ణాటకకు చెందన శకవర్ధనీ గణేష్‌కు మూడో అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఝూర్ఖండ్ మాజీ సీఎం శిబూసోరేన్‌కు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించిన కేంద్రం, ప్రజావ్యవహారాల విభాగంలో వి.కె.మల్హోత్రాకూ ఇవ్వనున్నట్లు తెలిపింది. వాణిజ్య రంగంలో ఉదయ్ కోటక్, ప్రజా వ్యవహారాల రంగంలో కేరళకు చెందిన వల్లాపల్లి నటేషన్, క్రీడారంగంలో విజయ్ అమృతరాజ్ పద్మభూషణ్ పురస్కారాలకు ఎంపికయ్యారు.

మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది

మిగతా 2లో..

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



ఢిల్లీ, జనవరి 25 (వార్త వేదిక సూర్య): రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## ఉగ్ర ముప్పు హెచ్చరికలు

- ఢిల్లీలో హై అలెర్ట్



ఢిల్లీ, జనవరి 25 (వార్త వేదిక సూర్య): భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు (జనవరి 26, సోమవారం) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వేల సంఖ్యలో పోలీసులను మోహరించారు. దేశ రాజధాని ఢిల్లీని నిఘా నీడలోకి తెచ్చారు. ఉగ్రముప్పు హెరేపు (జనవరి 26, సోమవారం) గణతంత్ర దినోత్సవ వేడుకలుచ్చరికలతో ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించారు. కర్తవ్య పథే ఏఐ పరికరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి రిపబ్లిక్ డే వేడుకల్లో సిట్టింగ్ ఎన్ క్లోజర్లకు గంగా, గోదావరి, యమున తదితర నదుల పేర్లను పెట్టారు. భద్రతను పటిష్టం చేసిన ఢిల్లీ పోలీసులు.. ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, అత్యాధునిక ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించనున్నారు. అనుమానితులను గుర్తించ డంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది.

### చరిత్రలో తొలిసారిగా..

అన్ని సీసీటీవీ కెమెరాలను

మిగతా 2లో..

## భారత ఉత్పత్తులు నాణ్యతకు ప్రతీకలు

- 2026 తొలి మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ
- 130వ మన్‌కీ బాత్ కార్యక్రమం- స్టార్టప్ ఇండియా కార్యక్రమం ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా యువతపై ప్రశంసలు



ఢిల్లీ, జనవరి 25(వార్త వేదిక సూర్య): తయారీ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పేలా సంకల్పించాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. 130వ 'మన్ కీ బాత్' ప్రసంగంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పదేళ్ల క్రితం 2016లో ప్రారంభమైన దేశ స్టార్టప్ ప్రయాణంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న యువత కృషిని ఆయన ప్రశంసించారు. భారత ఆర్థిక

మిగతా 2లో..

## ట్రంప్ దెబ్బకు ఇరాన్ విలవిల...

- బంకర్‌లోకి సుప్రీం లీడర్ ఖమేనీ..
- చిన్న కుమారుడికి బాధ్యతల అప్పగింత!
- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్‌లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు



ఇరాన్: అగ్రరాజ్యం అమెరికా దాడులు చేస్తుందనే భయం ఇరాన్‌ను వణికిస్తోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఎదురవుతున్న తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో, ఇరాన్ తన అత్యున్నత నేతలకు రక్షణ కల్పించే పనిలో పడింది. ఇందులో భాగంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్‌లోని అత్యంత సురక్షితమైన రహస్య బంకర్‌కు తరలించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. సీనియర్ మిలిటరీ అధికారుల హెచ్చరికల మేరకు ఖమేనీని ఈ బంకర్‌లోకి తరలించినట్లు సమాచారం. ఈ రహస్య బంకర్ టెహ్రాన్‌లోని పలు కీలక సొరంగ

మిగతా 2లో..



## మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

- నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురి మృతి
- రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- భవనం సెల్లార్ నుంచి ఐదు మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ టీమ్ -
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం -
- ఓనర్‌పై క్రిమినల్ చర్యలకు మంత్రి పొన్నం ఆదేశం

హైదరాబాద్,జనవరి 25 (వార్త వేదిక సూర్య): నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటలపాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్‌తో పాటు బీబీ, ఇంతియాజ్, హబీబ్ మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబీ,ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.


శనివారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు సాగాయి. ఇవాళ ఉదయం సెల్లార్‌లో గుంత తవ్వి రెస్క్యూ బృందంలోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్‌కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా

మిగతా 2లో..

## సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలి

- ఎంత మందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని అనేక మంది ఫిర్యాదు చేశారు -
- తెలంగాణ భవన్‌లోని ప్రెస్‌మీట్‌లో హరీశ్‌రావు

హైదరాబాద్,జనవరి 25 (వార్త వేదిక సూర్య): 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్ రెడ్డిని బొగ్గుస్కామ్ నుంచి బయటపడేసేందుకు భట్టి విక్రమార్క యత్నించారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టిన



బీఆర్ఎస్‌పై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నచ్చినవారికి టెండర్లు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. సింగరేణి స్కామ్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని అన్నారు.

2025మే నెలలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చిందని తెలిపారు. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ సర్టిఫికెట్ నిబంధన పెట్టారని, ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారని అన్నారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సైట్ సర్టిఫికెట్ నిబంధన తొలి లబ్ధిదారు శోధా కన్‌స్ట్రక్షన్స్ యజమాని సృజన్‌రెడ్డి అని ఆయన స్వయానా సీఎం బంధువని చెప్పారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదని, సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. సైట్ విజిట్ సర్టిఫికేట్‌లపై

మిగతా 2లో..



## ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న 10వేల మంది
- 2500 మంది కళా ప్రదర్శనలకు రంగం సిద్ధం
- తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో ఆర్మీ విన్యాసాలు

ఢిల్లీ, జనవరి 25 (వార్త వేదిక సూర్య): రాజ్యాంగం ప్రకారం భారత రిపబ్లిక్ స్వయం పాలనను ఆరంభించిన శుభ తరుణాన్ని గుర్తు చేసే ప్రత్యేక ఘట్టమే గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26 నుంచి మన దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారత్ అవతరించింది. రిపబ్లిక్ అంటే గణతంత్రం. ప్రజలు లేదా ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపికయ్యే వ్యక్తే రిపబ్లిక్‌ను పరిపాలిస్తారు. రాజ్యాంగంలోని విశాల భావనలు మన దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చాయి. అందుకే రిపబ్లిక్ డే అనేది భారత ప్రజాస్వామ్యానికి ఒక పండుగ రోజు లాంటిది.

### రాజ్యాంగ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లే తరుణం

"గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రోగ్రామ్స్ జరుగుతాయి. ఇవి భారత రాజ్యాంగ ఆదర్శాలను దేశ

మిగతా 2లో..

# వికసించిన పద్మాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. సినీ రంగానికి సంబంధించి ప్రముఖ నటులు మురళీమోహన్ (తెలుగు), రాజేంద్ర ప్రసాద్ (తెలుగు), ఆర్. మాధవన్(తమిళ్)కు పద్మశ్రీలను ప్రకటించింది. క్రీడారంగంలో రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, హాకీ క్రీడాకారిణి సవిత పూనియాకు పద్మశ్రీలు అందిస్తామని తెలిపింది. ఇక తెలంగాణకు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్, రామారెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమారస్వామి తంగరాజ్ ప్రముఖ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. మానవ పరిణామ క్రమం, జన్యుసంబంధ వ్యాధులపై ఆయన పలు పరిశోధనలు చేసి, అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. మరోవైపు పశుసంవర్ధక, పాడి పరిశ్రమకు చేసిన కృషికిగానూ రామారెడ్డికి పద్మశ్రీ పురస్కారం వరించింది.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

### పద్మవిభూషణ్

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

### పద్మభూషణ్

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)- అమెరికా
మమ్ముట్టి (కళలు)- కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)- మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)- తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)- కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఢిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)- కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)- అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్

### పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుద్ధి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గద్దమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్‌జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి-సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్‌విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

# రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు.

మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపులు, వ్యాక్సిన్ల ఉత్పత్తి, స్టార్టప్‌లకు మద్దతు, యూపీఐ విప్లవం, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా 2,500 మందికిపైగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలివ్వనున్నారు. మొత్తం 30 శకటాలు పరేడ్‌లో పాల్గొనగా, అందులో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందినవి. ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

# ఉగ్ర ముప్పు హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో అనలిటిక్స్, ముఖ గుర్తింపు వ్యవస్థలతో అనుసంధానించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ చరిత్రలో తొలిసారిగా పోలీసులు స్మార్ట్ గ్లాసెస్ ధరించి విధుల్లో పాల్గొంటారు. రద్దీని పర్యవేక్షించడంతో పాటు అనుమానితులను గుర్తిస్తారు. గడ్డం, జుట్టు పెంచినా, ముఖంపై గాయాలు ఉన్నా.. పాత, కొత్త ఫోటోల ఆధారంగా వ్యక్తులను గుర్తించేలా ఈ వ్యవస్థ పనిచేస్తోంది. స్మార్ట్ గ్లాసెస్లో ఉండే కెమెరా మొబైల్ యాప్తో అనుసంధానించబడి ఉంటుంది. ఇందులో దాదాపు 65,000 మంది నేరస్తుల డేటాబేస్ ఉంటుంది. ఎవరైనా నేరస్తుడు కనిపిస్తే ఈ పరికరం వెంటనే పోలీసులను అప్రమత్తం చేస్తుంది.

**థర్మల్ స్కానింగ్:**

ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా వ్యక్తులు దాచుకున్న ఆయుధాలను, అనుమానాస్పద వస్తువులను కూడా గుర్తించవచ్చు. కేవలం ఢిల్లీ జిల్లాలోనే 10 వేల పోలీసులు, 3 వేల పైగా సీసీటీవీ కెమెరాలు, 30కి పైగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేశారు. మూడు అంచెల తనిఖీలు నిర్వహించనున్నారు.

కాగా, జనవరి 26న జరగనున్న వేడుకలకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందన్న ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికలతో ఢిల్లీ పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఈ క్రమంలో ఆరుగురు అల్ ఖైదా ఉగ్రవాదుల ఫోటోలతో కూడిన పోస్టర్లను పోలీసులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. 'అల్ ఖైదా ఇన్ ఇండియన్ సబ్-కాంటినెంట్' (ఏక్యూఐఎస్)కు చెందిన మహమ్మద్ రేహాన్ అనే ఉగ్రవాది ఫోటోను తొలిసారిగా చేర్చడం గమనార్హం. రేహాన్ ప్రస్తుతం ఢిల్లీ పోలీసులకు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలకు మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఈ ఆరుగురు ఉగ్రవాదులు ఎక్కడైనా కనిపిస్తే, పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు అధికారులు సూచించారు.

# ట్రంప్ దెబ్బకు ఇరాన్ విలవిల...

(మొదటి పేజీ తరువాయి)

మార్గాలకు అనుసంధానించబడి ఉందని, శత్రువుల డ్రోన్ లేదా క్షిపణి దాడుల నుంచి ఇది రక్షణ కల్పిస్తుందని తెలుస్తోంది. వారసుడి రంగప్రవేశం! అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో ఖమేనీ తన అధికారిక బాధ్యతలను తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి అప్పగించినట్లు సమాచారం. ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గంతో సమన్వయం చేసుకోవడం, అత్యవసర నిర్ణయాలు తీసుకోవడంలో మసూద్ కీలక పాత్ర పోషించనున్నారని తెలుస్తోంది. అయితే ఈ మార్పులపై ఇరాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

ఇటీవల ఇరాన్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులపై జరిగిన దాడులు, వేలాది మంది ప్రాణనష్టంపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. నిరసనకారులకు హాని తలపెడితే చూస్తూ ఊరుకోబోమని ట్రంప్ హెచ్చరించారు. అమెరికాకు చెందిన భారీ యుద్ధ నౌకలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించడంతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. గతంలోనే సైనిక చర్యకు సిద్ధమై చివరి నిమిషంలో వెనక్కి తగ్గిన అమెరికా, ఈసారి ఏ క్షణమైనా మెరుపు దాడి చేయవచ్చనే భయాందోళనలు ఇరాన్ పాలకుల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# భారత ఉత్పత్తులు నాణ్యతకు ప్రతీకలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచం మన వైపు చూస్తోందని, ఇలాంటి సమయంలో నాణ్యతపై దృష్టి పెట్టడమే మన అతిపెద్ద బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై అలా జరిగిపోయిందనే అనే ఆలోచన రాకూడదని అన్నారు. మన మంత్రం ఒక్కటే నాణ్యత మాత్రమే అని అన్నారు. పరిశ్రమలు 'జీరో డిఫెక్ట్' ఉత్పత్తులను తయారు చేయాలని చెప్పారు. వస్త్రాలు, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్ ఇలా ఏదైనా ఒక భారతీయ ఉత్పత్తి అంటేనే అత్యుత్తమ నాణ్యత అనేలా ఉండాలి సూచించారు. ఎర్రకోట నుంచి మొదటిసారి ప్రకటించిన వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకు సాగాలంటే, నిరంతర నాణ్యతే మార్గం అని మళ్లీ గుర్తు చేశారు.

### మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా భారత్

స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిన విధానాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. '2016లో మేం ఒక ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రారంభించాం. ఆ సమయంలో చాలామందికి అది ఏమిటో అర్థం కాలేదు. ఆ సమయంలో దేశంలో 500 కన్నా తక్కువ స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. నేడు దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా గుర్తింపు పొందిన స్టార్టప్‌లు ఉన్నాయి.

భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఎదిగింది. ఈ ప్రయాణానికి నిజమైన హీరోలు భారత యువ ఆవిష్కర్తలే. ఈ స్టార్టప్‌లు వినూత్న ఆలోచనలతో పనిచేస్తున్నాయి. 10 ఏళ్ల క్రితం ఊహించలేని రంగాల్లోనూ భారత స్టార్టప్‌లు ముందంజలో ఉన్నాయి. భారతీయ స్టార్టప్‌లు ఏఐ, అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ వంటి విభిన్న రంగాలలో పనిచేస్తున్నాయి. ఏ రంగం చెప్పినా అక్కడ ఒక భారతీయ స్టార్టప్ పనిచేస్తూనే ఉంటుంది' అని ప్రధాని మోదీ చెప్పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ గురించి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రస్తావించారు. వచ్చే నెలలో ఈ సమ్మిట్ జరగనుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, ముఖ్యంగా సాంకేతిక రంగానికి చెందినవారు వస్తారని చెప్పారు. ఈ శిఖరాగ్ర సమావేశం ఏఐ ప్రపంచంలో భారత్ సాధించిన పురోగతి, విజయాలను కూడా హైలైట్ చేస్తుందని అన్నారు.

### ప్రపంచానికి ఆదర్శంగా మన కుటుంబ వ్యవస్థ

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని మోదీ తెలిపారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు తనకు చెప్పారని తెలిపారు.

### అనంతపురం గురించి ప్రస్తావన

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురం గురించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటారని గుర్తుచేశారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకొచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని 7 వేలకు పైగా చెట్లు నాటారని కొనియాడారు.

# సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శకత, నిజాయితీ ఉంటే సైట్ విజిట్ పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలన్న హరీశ్ రావు, 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచి ఎంత మందికి సైట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని అనేక మంది ఫిర్యాదు చేశారని, తమకు కావాల్సిన వారికే సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇచ్చారని ఆరోపించారు.

కొంతమంది సైట్ విజిట్ చేసి సెల్ఫీలు తీసుకుని మరీ సింగరేణికి మెయిల్ చేశారని, తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని జీసీసీ, మహాలక్ష్మి వంటి కంపెనీలు ఫిర్యాదు చేసినట్లు హరీశ్ రావు అన్నారు. సైట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని మీకు మెయిల్స్ రాలేదా తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, ఫోటోలు, మెయిల్స్, వీడియోలు కూడా ఉన్నాయన్నారు. విచారణకు ఆదేశిస్తే తన వద్ద ఉన్న ఆధారాలు ఇస్తానని చెప్పారు. టెండర్ల నిబంధనలు మార్చేటప్పుడు కాంట్రాక్టర్లతో సమావేశం పెడతారని, టెండర్ల రింగ్ మాస్టరైన సీఎం బంధువు ఏ హోటల్‌లో మీటింగ్ పెట్టాడో కూడా తనకు తెలుసన్నారు.

**కాంగ్రెస్ పాలనలో స్కామ్‌లు:** శనివారం భట్టి తన ప్రెస్‌మీట్‌లో ఎన్నో అబద్ధాలు చెప్పారని హరీశ్ రావు తేల్చి చెప్పారు. సింగరేణిలో ఎన్నో స్కామ్‌లు జరిగాయని, నైనీ టెండర్ స్కామ్ అందులో ఒకటి మాత్రమేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సింగరేణి ఉత్పత్తి తగ్గిపోతోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉత్పత్తి పెరుగుతూ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉత్పత్తి తగ్గుతూ వస్తోందని సింగరేణి గణాంకాలే చెబుతున్నాయని, కాంగ్రెస్ పాలనలో స్కీమ్‌లు రాలేదు కానీ పదుల సంఖ్యలో స్కామ్‌లు జరుగుతున్నాయని విమర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ తేలేదు గానీ స్కామ్ క్యాలెండర్ తెచ్చారని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి పాలన కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, స్కామ్‌ల నుంచి దృష్టి మరల్చేందుకే సిట్‌ల పేరిట హడావిడి చేస్తున్నారన్నారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని టెండర్ల పేరుతో దండుకుంటామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఆంధ్రా నేతలతో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వనరుల దోపిడీకి సహకరిస్తున్నారని మండిపడ్డారు. పారదర్శకత అని చెప్పే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంతమందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ టెండర్ ఎందుకు రద్దు చేయట్లేదని అన్నారు. పారదర్శకత, నిజాయితీ ఉంటే సైట్ విజిట్ పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్‌లో గాలించాయి. భవనం లోపల చిక్కుకున్నవారిని రక్షించేందుకు సుమారు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.

**మృతులకుటుంబాలకు రూ.5లక్షల పరిహారం:** అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

**బాధితుల బంధువులు ఆందోళన :** అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.

**ప్రమాద తీవ్రత పెరగడానికి కారణం అదేనా:** ఫర్నీచర్ షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్నిచర్‌ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్ సెఫ్టీ అధికారులు భావిస్తున్నారు. పార్కింగ్ కోసం ఉపయోగించాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్ ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. భవనం సెల్లార్‌లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అగ్నిమాపక దళం డీజీ విక్రమ్‌మాన్‌సింగ్ తెలిపారు.

### నాంపల్లి ప్రమాదంపై మంత్రి పొన్నంగ్భ్రాంతి :

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పొన్నం ప్రకటించారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి నిబంధనలు పాటించకుండా ఘటనకు కారణమైన షాపు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ,పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లోకి తీసుకెళ్తాయి. రాజ్యాంగంలోని విలువలు, సూత్రాలను అందరికీ గుర్తుచేస్తాయి. జనవరి 26న ఢిల్లీలోని కర్తవ్య పథ్ వేదికగా 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో 77వ రిపబ్లిక్ డే పరేడ్ జరుగుతుంది. ఈ వేడుకలు జనవరి 29న ముగుస్తాయి. చివరి రోజున కర్తవ్య పథ్ మార్గంలోని విజయ్ చౌక్ వద్ద బీటింగ్ ది రిట్రీట్ ఉత్సవం జరుగుతుంది. ఇదొక ప్రాచీన సైనిక సంప్రదాయం. దీనికి శతాబ్దాల చరిత్ర ఉంది. యుద్ధం ఆగిపోయాక క్యాంపునకు తిరిగొచ్చిన సైనికులు సూర్యాస్తమయం వేళ బీటింగ్ ది రిట్రీట్ చేసేవాళ్లని చరిత్ర చెబుతోంది" అని ప్రముఖ వార్తా సంస్థ పీఐబీ తెలిపింది.

### తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్

"ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈసారి పరేడ్‌లో తొలిసారిగా భారత ఆర్మీ బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో సత్తా చాటనుంది. ఇందులో భాగంగా నిఘా యూనిట్లు, భారీ సాయుధ వాహనాలు, క్షిపణి వ్యవస్థలను దశలవారీగా ప్రదర్శిస్తారు. భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, రోబోటిక్ కుక్కలు, డ్రోన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. మెకనైజ్డ్ దళాలు, వైమానిక మద్దతు, నిఘా డ్రోన్ల మధ్య సమన్వయాన్ని పరేడ్‌లో చూపించనున్నారు. ఈ ప్రదర్శన ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రతిబింబిస్తూ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన భారత సైన్య శక్తిని చూపుతుంది" అని పీఐబీ పేర్కొంది.

### పరేడ్‌లోని కీలక ఈవెంట్లు

మొత్తం 30 శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శిస్తారు. ఇవన్నీ వందేమాతరం, ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌లను ప్రతిబింబిస్తాయి.

పరేడ్‌లో పాల్గొనే శకటాలు ప్రాంతీయ సంస్కృతి, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతివృత్తాలను హైలైట్ చేస్తాయి.

వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో 2500 మంది కళాకారులు ప్రదర్శనలిస్తారు. దాదాపు 10వేల మందిని పరేడ్‌కు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వీరిలో రైతులు, కళాకారులు, సైంటిస్టులు, ఆవిష్కర్తలు, మహిళా వ్యాపారవేత్తలు, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, ఫ్రంట్ లైన్ వర్కర్లు ఉంటారు.

పరేడ్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులను గౌరవిస్తారు. ధైర్యసాహసాలు చూపిన సైనిక సిబ్బంది, పౌరులకు అవార్డులను ప్రదానం చేస్తారు.

భారత ఆర్మీ మోటార్ సైకిల్ ప్రదర్శన, వాయుసేన ఫ్లై పాస్ట్ తర్వాత జనవరి 26న పరేడ్ ముగుస్తుంది.

### జాతీయ స్థాయి పోటీలు

ఈసారి గణతంత్ర దినోత్సవం సందర్భంగా మై గవ్(జీఓవీ), మై భారత్ అనే ప్రభుత్వ పోర్టల్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు జాతీయ స్థాయి పోటీలను నిర్వహించింది. వందేమాతరం, ఆత్మ నిర్భర్ భారత్ థీమ్‌లపై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ పోటీలు, పాట పోటీలు, క్విజ్ కాంపిటీషన్లు నిర్వహించారని పీఐబీ వెల్లడించింది.

### పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్ర భారత్ దాకా

1929లో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం)పై తీర్మానాన్ని ఆమోదించారు. 1930 నుంచి ఏటా జనవరి 26న పూర్ణ స్వరాజ్ దినంగా జరపాలని తీర్మానంలో ప్రస్తావించారు. నాటి నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాలనే భావన, బ్రిటీషర్ల నుంచి విముక్తి పొందాలనే ఆలోచన బలంగా ప్రజల్లోకి వెళ్లింది.

భారత రాజ్యాంగ సభ తొలిసారిగా 1946 డిసెంబర్ 9న పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశమైంది. అది భారతదేశ రాజ్యాంగ రచనా ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టింది.

భారతదేశం కోసం రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల, పదకొండు నెలల, పదిహేడు రోజుల సమయం పట్టింది. ఈ క్రమంలో భారత రాజ్యాంగ సభ 11 సుదీర్ఘ సమావేశాలను 165 రోజుల పాటు నిర్వహించింది. భారత రాజ్యాంగ ముసాయిదాపై 114 రోజుల పాటు రాజ్యాంగ సభలో కూలంకష చర్చ జరిగింది.






# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

## శ్రీ శివ సాయి హై స్కూల్లో ఘనంగా 25వ వార్షికోత్సవ వేడుకలు..

### మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థులకు సృజనాత్మక నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు వీలుంటుందని, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ పరిధిలో శ్రీ శివ సాయి హై స్కూల్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. పాఠశాల కరస్పాండెంట్ గోపాలరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరు లుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఆధార పడి ఉంటుందని, అన్నారు. డబ్బేకు ప్రాధాన్యత ఇస్తూ.. నడుపు తున్న పాఠశాలలకు చమర గీతం పాడి.. విద్యార్థుల భవిష్యత్తు కొరకు పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. తను శ్రీ శివ సాయి పబ్లిక్ పాఠశాలకు 13సార్లు వచ్చి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నడం నాకు ఎంతో గర్వకారణమని, సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే బాధ్యతను తీసుకోవాలని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. మారుమూల గ్రామంలో పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యాలను అభినందించారు. తను ఈ కార్యక్రమానికి హాజరుకావడం తను చిన్ననాటి పాఠశాలల్లో చదువుకున్న విద్య గుర్తుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీజాపురం సుమలత, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న సతీష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, ముదిగొండ రవి యాదవ్, కొత్త మాణిక్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చిలుకూరు గ్రామ అధ్యక్షుడు రాంచందర్ ముదిరాజ్, అజీజ్ నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ పల్లగొల్ల కృష్ణ యాదవ్, స్థానిక నాయకులు మరియు ప్రగతి రిసార్ట్స్ జీ.బీ.కే. రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాఠశాలలో మంచి మార్కులు ర్యాంకులు సాధించిన వారికి బహుమతులను అందించారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి



**మహేశ్వరం, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే నేను వద్దన్నాను అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేకరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన మహేష్ కుమార్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సంద ర్భంగా పాండురంగారెడ్డిమాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు.

తెలంగాణ జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో, ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్ కుమార్ గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. పార్టీని చక్కదిద్దుకోలేక, సొంత నాయకత్వాన్ని సమన్వయం చేయలేక సతమతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు, ప్రభు త్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. బురద జల్లే రాజకీయాలు మానుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టిపెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఉనికి కోసమే ఆరాటం: ప్రజల అభిమా నాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, తన ఉనికిని కాపాడుకోవడానికి లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఇలాంటి చౌకబారు విమర్శలను తెలంగాణ ప్రజలు నమ్మరని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఇకనైనాఅర్థరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

# చదువుకున్న పూర్వ విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలి

### - రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ

**రామన్నపేట,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలను నేర్చుకుని సమాజానికి దోహదపడాలని రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ కోరారు.

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్)లో 1974-1976 సంవత్సరాల 6, 7 పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జీఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో స్వర్ణోత్సవ వేడుకల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా 50 ఏళ్ల క్రితం చదివిన 60 మంది విద్యార్థులు ఒకే చోట చేరి ఉపాధ్యాయులు రామిని కైలాసం, గోదాసు అంజ య్యలను పూలమాలలు, శాలువాలతో సంతోషంగా సన్మానించారు. అదేవిధంగా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, కొమ్మాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి మార్కులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, ఆటలు నేర్పిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అప్పటి ఉపాధ్యాయులు రాణి కైలాసం, గోదాసు అంజయ్య మాట్లాడుతూ అర్ధశతాబ్దం తర్వాత



తమని సన్మానిస్తునందుకు చాలా సంతోషం గా ఉందనారు.

కొమ్మాయిగూడెం గామ సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన విద్య వల్ల ఎంతో నేర్చుకుని రాజకీయాల్లోనూ రాణించి సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థి గోదాసు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో విశ్రాంత వాణిజ్య పన్నుల అధికారి గోదాసు మల్లేశం, హైదరాబాద్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గోదాసు రవి, రిటైర్డ్ ఈఈ సురేందర్, పూర్వ విద్యార్థులు అయూబ్, బట్టే లక్ష్మణ్, ం. భద్రయ్య, జయసింహా రెడ్డి, ఆఇ బండ వెంకటేశ్వర్ రెడ్డి, బుట్టే విశ్వనాథం, రామన్, కొమ్ము బిక్షపతి, జ.ఆ మజర్,కాలేరు ఫన్నయ్య, ఎ.రమేష్, లోపాము చంద్రశేఖర్ మురళీధర్, భగవంతుం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శివపురి కాలనీ అధ్యక్షుడిగా
# మధు ఓర్సు ఎన్నిక

**మైలర్‌దేవ్‌పల్లి,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** మణికొండ డివిజన్ పరిధిలోని శివపురి కాలనీలో కాలనీవాసు లందరూ కలిసి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో శివపురి కాలనీ అధ్యక్షుడిగా మధు ఓర్సును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, జనరల్ సెక్రటరీగా నాగిరెడ్డి ని ఎంపిక



చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులు, సలహాదారులను కూడా నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివపురి కాలనీ మాజీ అధ్యక్షులు దేవేందర్ సాగర్, మాజీ సర్పంచ్ వై. నరేష్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ జొన్నాడ సిద్ధప్ప, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్, రాజనాథ్, రవికాంత్ రెడ్డి, రమణ, సత్యనారాయణతో పాటు శివపురి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# శ్రీ మణికంఠ బ్యాటరీ షాప్‌లో
# అగ్ని ప్రమాదం : 4 లక్షల ఆస్తి నష్టం

**మోత్కూరు, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని భువనగిరి రోడ్డులో ఉన్న మణికంఠ బ్యాటరీ, ఎలక్ట్రికల్ వర్క్‌షాప్‌లో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బ్యాటరీలు, ఎలక్ట్రికల్ పరికరాలు ఉండే ఈ షాప్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఎగసిపడ్డట్లు స్థానికుల ద్వారా ప్రాథమిక విచారణలో తెలిసింది .ఈ షాప్ యజమాని ఏనుగు లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గత 8ఏళ్లుగా ఈ షాప్ ను నిర్వహిస్తున్నారని, ఇలాంటి సంఘటన మొదటిసారి ఎదురైయ్యిందని తెలిపారు. అదివారం దుకాణం మూసి ఉండగా లోపలి నుంచి దట్టమైన పొగలు బయటకు రావడం గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. బ్యాటరీలు కారణంగా మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉండటం వల్ల ఫైర్ సిబ్బంది సుమారు అరగంట శ్రమించి షట్టర్లను ఓపెన్ చేసి, మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో షాప్ లో ఉన్న బ్యాటరీలు, వైర్లు, రిపేర్లకు సంబంధించిన పరికరాలు పూర్తిగా దగ్ధమై సుమారు నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని ఫైర్ అధికారులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయి కారణాలు వెలుగు చూడాల్సి ఉంది. ఈ ఘటనతో పరిసర వాణిజ్య ప్రాంతంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. భవిష్యత్ లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా షాపులల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు,, స్థానికులు కోరుతున్నారు.






# తుప్రా ఖుర్దులో సీపీఎల్ 8వ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచి గొల్లూర్ రాజు, సీఐ వెంకటేశ్వర్లు


**మహేశ్వరం, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండల తుప్రా ఖుర్దు గ్రామంలో ఘనంగా సిపిల్ సిసన్-8 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని యువతకు క్రీడల ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, వారిని డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంచేలా ప్రోత్సహించే అవకాశంగా మారింది. ఈ టోర్నీలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో ఈ టోర్నీ , ప్రధాన అతిథిగా హాజరై ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. ఉపసర్పంచ్ రాజశేఖర్ , వార్డు సభ్యులు రమేష్, ఎం.శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు ఎం.సతీష్,



మల్లేష్, మురళి, ఎం.రమేష్,లు పాల్గొన్నారు. ఆర్గనైజర్లుగా రాఘవేందర్, సందీప్, రఘుపతి, మల్లేష్, పవన్, భరత్, విజయ్ తదితరులు కీలక పాత్ర పోషించారు. అలాగే అనేక మంది క్రీడాకారులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని టోర్నీని విజయవంతం చేశారు. సర్పంచ్ రాజు గొల్లూరి మాట్లాడుతూ, “క్రీడలు యువకుల్లో ఉత్సాహాన్ని, డిసిప్లిన్‌ను పెంచుతాయి. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లను పూర్తిగా నివారించాలి. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ యువతను సానుకూల మార్గంలో నడిపిస్తాయి” అని అన్నారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు కూడా డ్రగ్స్ నివారణపై హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీ గ్రామంలో క్రీడల సంస్కృతిని మరింత బలోపేతం చేస్తుందని ఆర్గనైజర్లు తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామా సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి కుమార్తె పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,పల్లివాడ బోగారం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, కూనూరు సాయికుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తులవెంకన్న, ఉప సర్పంచ్ నీల నరసింహ, మాజీ ఉపసర్పంచ్ బత్తిని మహేష్, నాయకులు మామిళ్ళ కుమార్ వెంకటేశం నాగరాజు రవి అశోక్ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# దాచారం గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశంలను ఆత్మీయ సన్మానం..

**మోత్కూరు, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా లింగ బలిజ సామాజిక వర్గానికి చెందిన నూతన సర్పంచులకు హైదరాబాద్ లోని కోకపేట లో వీర శైవ లింగయత్, లింగబలిజ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎం. పి. సురేష్ శెట్కర్, మాజీ ఎంపీ బీబీపాటేల్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్రంలో లింగ బలిజ సామాజిక వర్గం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని ,అందుకు ఈ సామాజిక వర్గాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించకపోవడం దురు ష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా లింగ బలిజ సామాజిక వర్గం ముందుండి పోటీ చేసి రాజకీయంగా ఎదగాలని సూచించినట్లు మండలంలోని దాచారం గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి, వీరేశం తెలిపారు.



ఈ సందర్భంగా లింగ బలిజ రాష్ట్ర కమిటీ తో పాటు, ఎంపీ ఎమ్మెల్యేల చే ఆత్మీయ సన్మానం దాచారం సర్పంచ్ జ్యోతి వీరేశం పొందారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగయత్, లింగ బలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, అధ్యక్షులు దినేష్ పాటిల్, ప్రధాన కార్యదర్శులు రాచప్ప, కడపల సోమేశ్వర్, కొట్టే మహేష్, భరత్, కర్నే బస్వయ్య, ఉమేష్, గోధుమల శివశంకర్, కుమార్, ఆరాని సోమరాజు, ధర్మిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## సికింద్రాబాద్ ఖేల్ మహోత్సవ్‌ను ప్రారంభించిన జి.కావ్య కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థులందరూ చదువుతో పాటు అన్ని రంగాల్లో ఉండాలన్ని కావ్య కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా, జింఖానా గ్రౌండ్స్ లో నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ ను మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి పర్యవేక్షించి ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.

## శంషాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని బృందావనం టౌన్షిప్‌లో ఉన్న ఓ లైవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ "మానవ సేవనే మాధవ సేవ" అనే లక్ష్యంతో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శకుంతలమ్మ ప్రార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కార్పొరేటర్ కొంత దీపిక నరేష్

**సికింద్రాబాద్, జనవరి 25(వార్త వేదిక సూర్య):** మోండా మార్కెట్ డివిజన్ నాలాబజార్ కి చెందిన శకుంతలమ్మ మరణించడం చాలా బాధాకరమని కార్పొరేటర్



కొంతం దీపిక నరేష్ అన్నారు. ఆదివారం వారి నివాసానికి చేరుకొని ప్రార్థివదేహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## భవిష్యత్తు బలపరిచే ఆయుధం మన ఓటు

### - కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, జనవరి 25(వార్త వేదిక సూర్య):** సోమాజిగూడ డివిజన్ బిఎస్ మక్త సెయింట్ ఆంద్రోస్ హై స్కూల్ పలు ప్రాంతాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వనం సంగీత






శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... ఓటు మన హక్కుని, ఓటు మన భవిష్యత్తు, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఆయుధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు టోఫెల్, సరిత, రాములు తదితరులు పాల్గొన్నారు.


## మధుసూదన్ రెడ్డి ప్రార్థివదేహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** కర్మనఘాట్ డివిజన్ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి మరణించడం చాలా బాధాకరమని సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఆదివారం వారి నివాసానికి చేరుకొని ఆయనా ప్రార్థివదేహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.



# 77వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

### ఇండ్ అసోసియేట్స్ ఎం.డి జెక్క నవీన్ కుమార్



**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** ఇండ్ అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జెక్క నవీన్ కుమార్ 77వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ విలువలతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతపై కూడా ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛా భారతం. భారత రాజ్యాంగం మనకు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మౌలిక విలువలను అందించింది. రాజ్యాంగం చూపిన మార్గంలో ప్రతి పౌరుడు బాధ్యతగా నడిచినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని అన్నారు. అదే విధంగా హెల్త్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ,"నేటి కాలంలో అనుకోని ఆరోగ్య సమస్యలు ఏ సమయంలోనైనా ఎదురవుతాయి. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో ప్రతి కుటుంబం హెల్త్ ఇన్సూరెన్స్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలి. హెల్త్ ఇన్సూరెన్స్ ఉండడం వల్ల అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆర్థిక భారం తగ్గి, మెరుగైన చికిత్స పొందే అవకాశం కలుగుతుంది. హెల్త్ ఇన్సూరెన్స్ అనేది ఖర్చు కాదు, భవిష్యత్తుకు చేసే భద్రత" అని తెలిపారు. చిన్న వయసులోనే సరైన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకోవడం ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ అవసరాలకు అనుగుణంగా పాలసీని ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ 77వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, ఆరోగ్యంతో పాటు ఆర్థిక భద్రతను కూడా కాపాడుకునే దిశగా ముందుకు సాగాలని జెక్క నవీన్ కుమార్ పిలుపునిచ్చారు






# రథసప్తమి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భావన ఋషి - భద్రావతి కళ్యాణోత్సవం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** మణికొండ పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా భావన ఋషి, భద్రావతి కళ్యాణోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు పంచవటి కాలనీ కమ్యూనిటీ హాలులో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ శుభకర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ పదవి విరమణ పొందిన డాక్టర్ చిరంజీవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. వక్తలు మాట్లాడుతూ రథసప్తమి ప్రాముఖ్యతను వివరించి,



సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించగా, సంఘం అధ్యక్షుడు నాగుల రవికుమార్, ఉపాధ్యక్షుడు పగిడిమర్రి సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి యాదగిరి, కోశాధికారి పుప్పాల బాలరత్నం పాల్గొన్నారు. అలాగే కార్యనిర్వాహక కార్యదర్శులు బంగారు బాబు, కటకం రాజా, సిరిమెళ్ళ రాజశేఖర్, రాపోలు గ్యానేశ్వర్, సలహాదారుడు కంచే శ్రీనివాసులు, కమిటీ సభ్యులు వైట్ల సత్యనారాయణ, తెరల రవీందర్, రచ్చా జగదీశ్, బోడా ప్రసాదరావు, వేముల సురేందర్, వనం ఆంజనేయులు, మూశం యాదగిరి, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కేదారేశ్వరాలయంలో వైభవంగా 'శివ మహా పడిపూజ'

### భక్తిశ్రద్ధలతో ద్వాదశ జ్యోతిర్లింగ పూజ

### శివనామస్మరణతో మారుమ్రోగిన పద్మశాలిపురం

**మైలర్‌దేవ్‌పల్లి,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వర దేవాలయంలో ఆదివారం శివ మహా పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వామి బుగ్గయ్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పూజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివ స్వాముల భజనలు, ఢమరుక నాదాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం శివలింగాలకు మహాపూజ నిర్వహించి, భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా గురుస్వాములు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహకరించి, అన్నదానాన్ని ఏర్పాటు




చేసిన బండా రాజేష్ యాదవ్‌ను శివ స్వాములు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో గుమ్మడి కుమార్, మహేష్, సరిత, శేఖర్, సత్యనారాయణ మరియు ఇతర శివ స్వాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా స్వామివారి కల్యాణం పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్కుడ గ్రామంలోని చారిత్రాత్మక అమ్మపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ శుభకార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల పవిత్ర కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆలయ గర్భాల యంలోని మూలమూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలను అందించి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,









రథసప్తమి వంటి పవిత్రమైన రోజున అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

### ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు కీలకం: డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం నుండి వివేకానంద విగ్రహం వరకు డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, పౌరులతో ఆయన ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి భారత పౌరుడికి కలిగిన ప్రథమ హక్కు అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడాలంటే ప్రజల చురుకైన భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎం సీలు, డివైఈఈలు, ఏఈఈలు, సూపరింటెం డెంట్లు, బిల్ కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది మరియు పట్టణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## జాతీయ జెండా ముందు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

**- సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్**

చౌటుప్పల్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య): సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ జనవరి 26 రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ముందు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని జాతీయ జెండా ఎగరేసే అందరికీ పత్రిక ప్రకటనలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ తెలియజేశారు.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**కేజీ బీవీ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ**

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎంఈఓ గురువారావు**

చౌటుప్పల్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును స్వతినియోగం చేసుకోవాలని చౌటుప్పల ఎంఈఓ గురువారం తెలిపారు ఆదివారం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనలకు అనుగుణంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 లో భాగంగా ఓటర్ల ప్రతిజ్ఞను యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో గల కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో పాటు , స్థానిక మండల నాయబ్ తహశీల్దార్ పి. సిద్ధార్థ




కుమార్ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే.సుధాకర్ రావు , రెవెన్యూ స్టాఫ్ మరియు స్థానిక బూత్ లెవెల్ అధికారులు వలిగొండ రోడ్ వరకు ర్యాలీ లో పాల్గొని, విద్యార్థులతో పాటు ప్రతిజ్ఞ చేసి, కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లని మరియు 80 వయసు మీద ఉన్న ఓటరుకు చిరు సన్మానం చేసి ఓటు ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొటనవేలు గోరుపై జాతీయ పతాకం

(మొదటి పేజీ తరువాయి)

వెడల్పు 1.8 సెంటీమీటర్ చిత్రించాడు ఈ సందర్భంగా గతంలో కూడా వివిధ సందర్భాలలో తన బొటనవేలు గోరుపై ఎన్నో చిత్రాలను పెయింటింగ్ వేయడం జరిగింది. తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్ తెలంగాణ బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్ లో చోటు ఉన్నది. జానయ్య ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కనగల్లు లో డ్రాయింగ్ టీచర్ గా పనిచేస్తున్నాడు. ఇంటర్నేషనల్ లో ఒక గుర్తింపు పొందడానికి ప్రత్యేకంగా గోరు పై పెయింటింగ్స్ వేయడం జరుగుతుందన్నారు.




## విలేకరి

సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!



దోపిడి దౌర్జన్యాలను కలంతో అంతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!

మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను
కలంతో సమాజం ముందు వుంచుతు,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!

అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు
ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా
ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...



**రచన : మంజుల పత్తిపాటి.**
**మాజీ డైరెక్టర్**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .**
**యాదాద్రి భువనగిరి జిల్లా,తెలంగాణ రాష్ట్రం.**
**చరవాణి 9347042218**





## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో
# శ్రీ భావన ఋషి బద్రావతి దేవి కళ్యాణోత్సవం

చౌటుప్పల్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో 40వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రథసప్తమి పర్వదిన సందర్భంగా శ్రీ భావన ఋషి బద్రావతి దేవి కళ్యాణోత్సవ కార్యక్రమం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణతో దేవస్థాన కమిటీ అధ్యక్షులు శ్రీ బడుగు జయప్రకాష్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ గోశిక బాల నరసింహా కళ్యాణ కర్తలుగా వ్యవహరించగా దేవస్థానం కార్యవర్గము, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో మరియు శాశ్వత సభ్యులు ఆర్థికంగా వస్తురూపేనా సహకరించిన దాతల సమక్షంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్థికంగా వస్తురూపేన సహకరించిన దాతలకు, సౌజన్య మూర్తులకు స్వామివారి శేష వస్త్రాలతో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యవర్గం దేవస్థాన ధర్మకర్తలు మరియు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్ , ప్రధాన కార్యదర్శి శ్రీ గోశిక బాల నరసింహా, ఉపాధ్యక్షులు శ్నోముల రఘునాథ్, గోశిక బాలాజీ , సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్, శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి శ్రీమతి బడుగు సుజాత నర్సింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్, సమన్వయ కార్యదర్శులు గుర్రం సంతోష్ కుమార్, శ్రీ బాల్యం అనిల్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి, శ్రీ బడుగు లక్ష్మయ్య, చిక్క నరసింహ , గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, శ్రీ గోశిక విఠలేశ్వర్



గారు, శ్రీ గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, వనం ధనుంజయ , గుర్రం పాండురంగ, గోశిక నరసింహతో పాటుగా దేవాలయ ప్రధాన అర్చకులు గంజి నరసింహులు బృహ శర్మ పాల్గొన్నారు.

# ఏఐతో కథనానికి కొత్త దిశ చూపిన సినిక్

హైదరాబాద్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కథనానికి కొత్త దిశ చూపుతూ సినిక్ సంస్థ నిర్వహించిన జెన్ ఏఐ మైక్రో ఫిల్మ్ హ్యాకథాన్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ ఫిల్మ్ స్కూల్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ చిత్రకారులు, ఏఐ ఆధారిత కంటెంట్ సృష్టికర్తలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఒకరోజు హ్యాకథాన్‌కు దేశవ్యాప్తంగా 250కు పైగా దరఖాస్తులు అందగా, వాటిలో నుంచి ఎంపికైన 60 మందికి పైగా ప్రతిభావంతులు పాల్గొన్నారు. కేవలం ఆరు గంటల్లో పూర్తిగా ఏఐ టూల్స్‌ను ఉపయోగించి 90 సెకన్ల మైక్రో సినిమా రూపొందించాల్సిన సవాల్‌ను వారు స్వీకరించారు.

ఏఐ సాయంతో కథన భవిష్యత్తును అన్వేషించడమే లక్ష్యంగా ఈ హ్యాకథాన్‌ను రూపొందించారు. కథ ఆలోచన నుంచి స్క్రిప్ట్



రచన, విజువలైజేషన్, ఎడిటింగ్ వరకు అన్ని దశలను పాల్గొన్న వారు నూతన తరం ఏఐ సాంకేతికతలతో పూర్తి చేశారు.

ఈ వీడియోలను సాంకేతిక రంగాలకు చెందిన ప్రముఖులు పరిశీలించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సీటీఓ సీవీ రావు, దర్శకుడు యోగేష్ కేఎంసీ, నటుడు?నిర్మాత హవిష్ కొనేరూ, ఛాయ్‌సూట్స్ ఏఐ కంటెంట్ హెడ్ భరద్వాజ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అలాగే సినిక్ వ్యవస్థాపకుడు భరత్ గుప్తా, సహ వ్యవస్థాపకులు పృథ్వీ రెడ్డి దేవిరెడ్డి, ఆకాశ్ చోడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఈ హ్యాకథాన్‌లో ప్రతిభ కనబరిచిన మూడు జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు ఛాయ్‌సూట్స్ సంస్థలో కంటెంట్ క్రియేటర్లుగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదనంగా మొజాయిక్ ఏఐ, కోయల్ ఏఐ వంటి ఆధునిక ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి ప్రత్యేక ప్రయోజనాలు అందజేశారు. అలాగే ఏఐ ఆధారిత కంటెంట్ సృష్టిపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించి, చిత్ర నిర్మాణంలో ఆధునిక సాంకేతికతల వినియోగంపై అవగాహన కల్పించారు.

## సిరిమల్లె శారీస్ షోరూంలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసి అలీ

హైదరాబాద్, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
ప్రముఖ కథానాయిక సమంతతో డిసెంబర్ 21న జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నందు ప్రారంభించ బడి, సమంత బ్రాండ్ అంబాజిడర్‌గా వ్యవహరిస్తున్న సిరిమల్లె శారీ షోరూంకి విశేషమైన స్పందన వస్తుంది. పట్టు, ఫ్యాన్సి శారీలలో కొత్త వేలాది వెరైటీస్ కలెక్షన్‌లతో ఆడవాళ్లకు అభిమాన వస్త్రాలయంగా నిలిచింది.

ఓపెన్ అయ్యి ఒక నెల కావస్తున్న సందర్భంగా ఈ లక్కీ డ్రా తీశారు. ఎంతగానో ఆధరించిన కస్టమర్లను సంక్రాతి మరియు రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని బహుమతులకు ఎంపిక చేశారు. కస్టమర్ల నమ్మకం మా దగ్గర ఉన్న వస్త్రాల మన్నిక మాకు ముఖ్య ప్రధానం గా




నిలుస్తాయి, మొదటి బహుమతిగా ఎంజీ కామెట్ కారు, ద్వితియ బహుమతి వజ్రాల హారం, తృతియ బహుమతిగా మూడు డబుల్ డోర్ రీఫ్రిజియేటర్‌లను ప్రకటించారు. ఆదివారం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమానికి అనుహ్య స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో సినీ హాస్య నటుడు అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని షోరూం యజమానులు సౌజన్య బొబ్బిలి, చంద్ర మోహన్ తిక్క, వాకా ఆంజన్ కుమార్, శ్రీనివాస రావు తక్కళ్లపల్లి లతో కలిసి విజేతలు సాయి సతీష్ ఫస్ట్ ప్రైజ్, అనూజ డైమండ్ నెక్లెస్ , ఆకాంక్ష ఫ్రిజ్, కిమ్ శుక- ఫ్రిజ్, వినీత- ఫ్రిజ్ బహుమతులు ప్రకటించారు.

# డబ్బులుంటేనే పోటీకి సిద్ధం..

**ఆర్థికంగా బలం ఉండాలంటే ఖర్చు పెట్టాల్సిందే...**

**ఆర్థిక వనరులు ఉన్న నాయకుల వైపే రాజకీయ పార్టీల నాయకుల చూపు...**

మోత్కూరు, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ వార్డుల వారి ఓటర్లకు సంబంధించిన ఇటీవల తుది జాబితా కావడం , రిజర్వేషన్ల ప్రకటన కూడా పూర్తి కావడంతో రాజకీయ పార్టీల పోరుకు సిద్ధమవుతున్నాయి. బరిలో ఉండాలనుకుంటున్న ఆశావహులు ఇప్పటినుంచే ఎంత ఖర్చవుతుందో లెక్కలు వేసుకుంటున్నారు. ఎగరాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తుండగా బి.ఆర్.ఎస్ నాయకత్వం కూడా ఈ మున్సిపల్ పీఠంపై జెండా ఎగరాలని తహతహ లాడుతుంది.

**ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు.......?**

ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వ






డిసెంబర్ (మొన్నటి) జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ధన ప్రభావం ఎక్కువ చూపింది. ఇక్కడ కౌన్సిలర్ గెలవాలంటే ఒక్కో వార్డులో 1050 నుంచి 1400 వరకు ఓటర్లు ఉన్నారు. అంటే ఈ లెక్కన చూస్తుంటే ఒక మినీ గ్రామపంచాయతీలో పోటీ చేస్తున్నట్లు ఉంటుంది. ఈ నేపథ్యంలో అంగబలం, ఆర్థిక బలం ఉన్న ప్రజలలో కొంత మేరకైనా సుపరిచితుడై ఉన్న నాయకుడిని రాజకీయ పార్టీల నాయకులు తెర పైకి తీసుకు వస్తున్నారు.

**రాజకీయపార్టీల నేతల చూపు....**

**ఆర్థికంగా ఉన్న నాయకుల వైపు**

మున్సిపల్ కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆర్థికంగా ఉన్న నాయకులనే పురపాలక ఎన్నికల్లో బరిలో దింపాలని చూస్తున్నాయి. అన్ని పార్టీలలో పోలిస్తే ఆర్థబలం, అంగబలం కాంగ్రెస్ పార్టీ అందరికన్నా మెరుగ్గా ఉంది. కాంగ్రెస్ పార్టీ ధీటుగా ఎదుర్కొనేందుకు బి.ఆర్.ఎస్. ప్రయత్నిస్తోంది. ఏది ఏమైనా ఈసారి మున్సిపల్ ఛైర్మెన్ పీఠంపై కాంగ్రెస్ జెండా

హించే అవకాశం ఉందని రాజాకీయ పార్టీలు భావిస్తున్నాయి. పోటీ చేయాలని ఆశిస్తున్న అభ్యర్థులు డబ్బులు ఈ లోపు సమకూర్చే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో 500 మంది ఓటర్లు ఉన్న పంచాయతీలలో 5లక్షల నుంచి 7 లక్షల వరకు 1000-1200 మంది ఓటర్లు చోట 14 లక్షల నుంచి 20 లక్షల వరకు ఖర్చు చేశారని తెలిసింది.

**కౌన్సిలర్ గెలవాలంటే ఆషామాషీ కాదు**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఒక్కొక్క వార్డులో . 60 బి 100 ఓటర్లు మాత్రమే ఉంటారు కానీ.... ఇక్కడ అలా కాదు సుమా.... ఒక్క కౌన్సిలర్ గెలవాలంటే 1000బిబి 1400 మంది ఓటర్లు ఉంటారు. ఈ ఓటర్లను సదరు అభ్యర్థి ప్రతి ఒక్కరిని కలవాల్సిందే..... ఎన్నికలు వస్తున్నాయంటేనే నామినేషన్ వేసిన నుంచి ఫలితాలు వచ్చేదాకా పోటీ చేసే అభ్యర్థులలో టెన్షన్ మ్యాచ్ గా ఉంటుంది...మరి ఈ మున్సిపల్ పార్టీల వారీగా టికెట్లు ఎవరెవరికి వస్తుందో ఈ ఎన్నికల్లో గెలుపెవరిదో కావాలంటే కొద్దిరోజుల దాకా వేచి చూడాల్సిందే.



# ఉచిత వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, సర్వేలు గ్రామంలోని, తెలంగాణ గురుకుల పాఠశాల సర్వేలు పూర్వ విద్యార్థుల సౌజన్యముతో, సర్వేలు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరియు సిబ్బంది కి ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం రోజు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో డా. బి నరేందర్ రెడ్డి, ఇండియన్






మెడికల్ అసోసియేషన్ సభ్యులు డా. ప్రసాద్, డా. విజయా రావు, పూర్వ విద్యార్థి డాక్టర్లు డా. యు.యాదగిరి, డా. జె. రాము మరియు కామినేని దంత వైద్య కళాశాల మొబైల్ వైద్య బృందం పాల్గొని ఉచిత వైద్య మరియు దంత సంబంధిత సేవలు అందజేశారు. పూర్వ విద్యార్థి వేణు కుమార్ ఉచిత మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని అధ్యక్షులు బి. నరేందర్ రెడ్డి, కోశాధికారి యన్. పురుషోత్తం రెడ్డి, అల్యూమని సలహాదారులు మల్లేశం మరియు యం.రాజశేఖర్ రెడ్డి, సీనియర్ సభ్యులు చెన్న రాజా, సతీష్, వేణుకుమార్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కేరీయర్ గైడెన్స్ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ఓటు హక్కు వజ్రాయుధంతో సమానం

**గట్టుప్పల, జనవరి 25 (వార్తా వేదికసూర్య):** ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని తహశీల్దార్ రాములు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రం



లో ఓటర్లతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని అటువంటి విలువైన ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అర్హులైన వారంతా ఓటరుగా నమోదు కావలసిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఆంజయ్య, రెవెన్యూ అధికారులు. పోలీసు అధికారులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నల్లగొండ,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణం లోని వివేకానంద స్కూల్ 1975,76,77 సంవత్సరా లలో ఏడవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వి స్టాగ్రాండ్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలిసిన నాటి విద్యార్థులు గురువులు పి.భగవంత రెడ్డి, మల్లీశ్వరి, గిరి ఉపాధ్యాయులను



పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు ఆటపాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గట్టు ఉదయ్ కుమార్, కంది వెంకట్, సుధారాణి, శశిధర్, శర్మ, రఘుపతి, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వతి పరమేశ్వర భవనాబుషి భద్రవతి కల్యాణ మహోత్సవం

**గట్టుప్పల, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో 48వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ పార్వతి పరమేశ్వర భావనా






బుషి భద్రవతిల కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో దేవస్థానం పాలకవర్గం గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దామెర గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు డా.భాస్కర్ ముందడుగు

**నాంపల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):** పదవన్న జిల్లా నాంపల్లి మండలంలోని దామెర గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఇఒఎ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇ.ఎల్.వి. భాస్కర్ ఉదారత చాటుకున్నారు. గ్రామంలోని సాగర్ నీటి పైప్ లైన్ పగిలిపోవడంతో, గత కొంతకాలంగా గ్రామస్థులు కలుషితమైన నీటిని తాగుతూ అనారోగ్యాల బారిన పడుతున్నారు.



ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ భాస్కర్ మరియు అశోక్ గారు తక్షణమే స్పందించారు. పైప్ లైన్ మార్పిడి మరియు మరమ్మతు పనుల కోసం ?81,295/- (ఎనభై ఒక్క వేల రెండు వందల తొంభై ఐదు రూపాయల) చెక్కును దామెర గ్రామ సర్పంచ్ శోభ సహదేవ్‌కి అందజేశారు. సాగర్ నీటి పైప్ లైన్ లీకేజీ వల్ల కలుషిత నీటి సరఫరా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తక్షణమే నిధులు విడుదల చేసినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలను కాపాడిన

# మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం

**నల్లగొండ, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్ లోని మలక్ పేట యశోదా ఆసుపత్రిలో క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలను కాపాడినట్లు మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రం లో ఉన్న మనోరమ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్గొండ జిల్లా షాపల్లెకు చెందిన కె. ఉపేందర్ కళ్లలో పసుపు రంగు కనిపించడంతో యశోదా హాస్పిటల్ కు వచ్చారని, వైద్య పరీక్షలు,ఆధునిక ఇమేజింగ్‌లో, ప్యాంక్రియాస్ తలభాగంలో పెద్ద గడ్డ ఉండటం వల్ల పిత్తనాళం ఒత్తిడికి గురై పిత్తరసం ప్రవాహం ఆగిపోయినట్లు నిర్ధారణ అయిందని, దీంతో అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడిందని. అదనంగా, రోగికి టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్, శ్వాస సంబంధిత సమస్యలు కూడా ఉండటంతో కేసు మరింత క్లిష్టంగా మారిందని తెలిపారు. రోగిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీ, అనస్తీషియా, క్రిటికల్ కేర్ విభాగాల వైద్యులు కలిసి చర్చించారు. వ్యాధి స్వభావం, పరిమాణం, వ్యాప్తిని పరిగణలోకి తీసుకుని, విపుల్ శస్త్రచికిత్సే రోగి ప్రాణాలను కాపాడగల ఏకైక మార్గం అని వైద్య బృందం నిర్ణయించిందని. రోగికి జనరల్ అనస్తీషియా కింద విపుల్ ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ నిర్వహించారు. ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో ప్యాంక్రియాస్ తల భాగంలోని గడ్డతో పాటు ప్రభావిత పిత్తనాళాన్ని తొలగించారు. అనంతరం



పిత్తరసం, ఆహార జీర్ణక్రియ సజావుగా కొనసాగేందుకు జాగ్రత్తగా పునర్నిర్మాణ శస్త్రచికిత్స చేశారు. ఈ ప్రక్రియలో కీలకమైన రక్తనాళాలు, అవయవాలను రక్షించారు. శస్త్రచికిత్స అనంతరం, రోగి ఆరోగ్య పరిస్థితి ముందే ఉన్న ఇతర వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఐసీయూలో ఉంచి సన్నిహిత పర్యవేక్షణ చేపట్టారు. శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో వెంటిలేటర్ సహాయం, ఆక్సిజన్ థెరపీ, యాంటీబయోటిక్స్, నొప్పి నివారణ, పోషకాహార సహాయం, నిరంతర క్రిటికల్ కేర్ అందించారు. అన్ని సవాళ్లను అధిగమిస్తూ రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడిందని. శ్వాస సహాయం తగ్గించగలిగారు, శరీర స్థితి స్థిరపడిందని. సమన్వయంతో కూడిన వైద్య నిర్వహణ వల్ల రోగి కోలుకొని, అవసరమైన ఫాలో అప్ సూచనలతో డిశ్చార్జ్ అయ్యారని అన్నారు. "ఇది అత్యంత క్లిష్టమైన, తీవ్రమైన ప్రమాదంతో కూడిన ప్యాంక్రియాస్ శస్త్రచికిత్స అని విపుల్ విధానం అత్యంత సాంకేతిక నైపుణ్యం, విభాగాల మధ్య సమన్వయం అవసరమైన శస్త్రచికిత్స అని రోగికి అనేక వైద్య సమస్యలు ఉన్నప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతమై, ఐసీయూ సహాయంతో రోగి క్రమంగా కోలుకున్నారు అని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డా. వెంకటేశ్ శ్రీపతి తెలిపారు. ఈ కేసు ద్వారా ప్యాంక్రియాస్, జీర్ణవ్యవస్థకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో యశోదా హాస్పిటల్స్ వైద్య బృందానికి ఉన్న అత్యున్నతమైన నైపుణ్యం స్పష్టమవుతోందని. సకాలంలో నిర్ధారణ, సమగ్ర వైద్య పరిశీలన విపుల్ వంటి క్లిష్ట శస్త్రచికిత్సల ద్వారా ఈ కేసులో రోగి ప్రాణాలను కాపాడగలిగామని మలక్ పేట యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. అత్యాధునిక శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన సర్జికల్ వైద్యులు, 24/7 ఐసీయూ, క్రిటికల్ కేర్ సేవలు యశోదా హాస్పిటల్స్ అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని, అత్యంత క్లిష్టమైన ప్యాంక్రియాస్, గ్యాస్ట్రోఇంటెస్టైనల్ శస్త్రచికిత్స అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం యశోదా హాస్పిటల్స్‌కు ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

## మమతానురాగాల మధ్య ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నల్లగొండ,జనవరి 25 (వార్తా వేదిక సూర్య):**
మమత హై స్కూల్ 2004- 2005 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 20 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన నాటి విద్యార్థులంతా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. నల్గొండ పట్టణం ఆర్టీసీ కాలనీ లోని మమత హై స్కూల్ 2004 -2005 బ్యాచ్ 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నల్గొండ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఘనంగా జరిగింది. 20 ఏళ్ల క్రితం విద్యార్థులుగా ఉన్న వారంతా ఇప్పుడు వివిధ రంగాలలో స్థిరపడి మంచి స్థానాలకు ఎదిగారు. సుదీర్ఘకాలం తర్వాత ఒక చోట చేరిన వారంతా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మమత హై స్కూల్ కరస్పాండెంట్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..

20 ఏళ్ల క్రితం తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు సుదీర్ఘకాలం తర్వాత ఒకచోట చేరి సంతోషంగా గడపడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. అంతేకాకుండా అప్పుడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సైతం ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించడం సంతోషదాయకమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో మరిన్ని జరగాలని, తద్వారా ఉద్యోగం,ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన 2004 -2005 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మమత హై స్కూల్ ఉపాధ్యాయులు జీవి రావు, కె.పురుషోత్తం, సలీం, జి.వెంకట్ రెడ్డి, ఎం. ఆనంద్, జి.మల్లేశం, కృష్ణారెడ్డి కె.మల్లారెడ్డి, విద్యార్థులు ఝాన్సీ, సంధ్య, కళ్యాణి, వెంకటేష్, లోకేష్, హను ప్రసాద్, శ్రీధర్, వినోద్, శంకర్ సుమారు సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## బండ తిమ్మాపురంలో అట్టహాసంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**నాంపల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని బండ తిమ్మాపురం గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వరస్వా మి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని బండ తిమ్మాపురం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది.

ఈ క్రీడా పోటీలను బండ తిమ్మాపురం సర్పంచ్ తుమ్మలపల్లి రూప విష్ణువర్ధన్ రెడ్డి గారి కుమారులైన రిషివర్ధన్ రెడ్డి మరియు హరీశ్ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జాతర సందర్భంగా యువతను ఏకం చేస్తూ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సుంకిశాల సర్పంచ్ దుర్గయ్య, బిటి పురం ఉపసర్పంచ్ గుండెబోయిన స్వాతి ప్రవీణ్, వార్డు సభ్యులు ఎల్లారాములు, ఖ.మారయ్య, ఉ.శివయ్య, ః.జగన్, శేఖర్, గోవర్ధన్, రాము తదితరులు పాల్గొన్నారు టోర్నమెంట్ విజయవంతం కోసం ఆర్గనైజర్లు ఉ.గణేష్, ఖీ.యోహాను, ఖ.అనిల్, ఎ.అంజి, ఉ.వినయ్, ఐ.తరుణ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తరలివచ్చారు. మొదటి రోజు జరిగిన మ్యాచ్‌లను చూసేందుకు స్థానిక యువత, గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## నేరెళ్లపల్లి అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**నాంపల్లి, జనవరి 25 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని నేరేళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చునబోయిన నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 5000 నగదు తక్షణ సాయం కింద అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు, మరియు దామెర గ్రామానికి చెందిన బచ్చునబోయిన మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చునబోయిన నగేష్ మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం కల్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ ఎన్ చారి, బచ్చునబోయిన రవి రమేష్ పూదరి మదార్ బత్తుల వెంకటయ్య కడారి పెద్దులు వార్డు సభ్యులు పూదరి సైదులు దామెర చంటి రాఖీ, పోలే నర్సింహ గడగోని వెంకటేష్ బచ్చునబోయిన నగేష్ నక్క శ్రీను దాసరి ముత్తయ్య అంజయ్యా కడారి సాయిదయ్య చలపతి రెడ్డి అనిల్,ఉఘపల్లీ అంజయ్యా, సురిగి స్వామి మద్ది స్వామి సిపిఐ నాయకులు దామెర రమేశ్ కోరే సాయిలు కడారి శ్రీకాంత్ ఉగ్గపల్లి చంద్రయ్యా కొనిరెడ్డి యాదయ్య యాదవ సంఘం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**